

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 4 అక్టోబరు 2025 పేజీలు 8


- ఊరించారు, ఉరికించారు
- ఉసూరుమనిపించారు
- కొంగుచాటు నేతలుగా మిగిల్చారు
- ఆశావహులది ఓ బాధ
- ఎటూ చెప్పలేక ఎమ్మెల్యేలది మరోబాధ



# అడియాశలు..

బిసిలకు42శాతం రిజర్వేషన్లు అమలుచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు గ్రామ స్థాయినుండి జిల్లా స్థాయివరకు ఆశావహులకు ఆవేదనే మిగిల్చింది. ఎవరూ ఊహించని విధంగా పూర్తి స్థాయిలో అదికారులు ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటిస్తూ ఎలాంటి రాజకీయ జోక్యానికి అవకాశం ఇవ్వకుండా రూపొందించిన రిజర్వేషన్ల ప్రక్రియ రాజకీయ గందరగోళానికి సైతం దారి తీసింది. జిల్లా పరిషత్ చైర్మన్ పదవినుండి జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, చివరకు సర్పంచ్ వార్డు మెంబర్ల పదవులకోసం ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఆశావహులకు మింగుడు పకుండాపోయింది. దశాబ్దకాలంగా కాంగ్రెస్‌పార్టీ అధికారానికి దూరంగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అత్యదిక శాతం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్‌పార్టీ తరపున గెలిచిన వారుసైతం విదిలేని పరిస్థితుల్లో గతంలో అదికారంలో ఉన్న పార్టీలోకి వెల్లక తప్పని పరిస్థితి. ప్రస్తుత పరిస్థితుల్లో నాగర్‌కర్నూల్‌జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు ఉండటం, రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఎంతోకాలంగా పదవులకోసం ముఖం వాచి ఉన్న ఆశావహులు ఈ స్థానిక ఎన్నికల్లో తమ ప్రభ వెలిగి పోతుందని ఆశించారు. వారి ఆశలన్నీ నీరుగారిపోయాయి. గతంలో అదికారంలో ఉన్నపార్టీకి సంబందించిన పలువురు నేతలు సైతం కాంగ్రెస్ పార్టీలోకి జంప్‌కావడంతో పోటీ పెరిగిపోయింది. ఐతేఎంతోకాలంగా పార్టీని నమ్ముకుని కష్టనష్టాలు అనుభవించిన క్యాడర్‌కే పెద్ద పీట వేస్తారన్న ఆశాభావంతో కార్యకర్తలు గ్రామస్థాయి నేతలు ఉండిపోయారు. ఇప్పటికే ఎవరెవరికి ఏపదవి అన్న అంచనాలతో కార్యరంగంలోకి దిగిపోయారు. ఆమేరకు ప్రజలతో మమేకమవుతూ టిక్కెట్ల కెటియింపు చేయనున్న ఎమ్మెల్యేల చుట్టు చక్కర్లు కొడుతూ వచ్చారు.

– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సూర్య

**అనూహ్య రిజర్వేషన్లు ..**

గతంలో సామంతులుగా ఉన్న ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉన్న నేతలు ,స్థానికంగా పట్టు ఉన్న నేతలకు అనుకూలంగా వారికి సంతృప్తి పరిచేలా గెలుపుబాటకు స్వయంగా దారులు వేస్తూ అధికారులపై వత్తిడి తెచ్చి రిజర్వేషన్ల పాచికలు ఆడేవారు. ఆదేసాంప్రదాయానికి అలవాటు పడ్డ రాజకీయ పరిస్థితులు పునరావృత మవుతాయని ప్రస్తుత ప్రభుత్వంలో కార్యకర్తలు గ్రామ, మండల జిల్లస్థాయి పదవులకోసం ఆశాభావంతో ఉన్న నేతలకు ప్రస్తుత రిజర్వేషన్ల ప్రకటన ఆశనిపాతంగా మారింది. వారి వారి ఆలోచనలు ఊహలు తారు మారయ్యాయి. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్‌పార్టీకోసం కష్ట పడుతూ ఏదో ఒకరోజు తమకు అవకాశం వస్తుందన్న ఆశతో ఎదురు చూస్తున్న కరుడు కట్టిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఊహించని ఆశనిపాతంగా ఈ రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగింది. గతంలో ఉన్న నేతలు తలుచుకున్నట్లు రిజర్వేషన్ల ప్రక్రియను తలక్రిందులుగా చేసిన జ్ఞాపకాలను చేజారిన బాధలను నెమరు వేసుకుంటూ తాము నమ్మిన ఎమ్మెల్యేల స్థబ్దతపై ఆశావహులు ఆగ్రహంతో ఉన్నారు. ఇంతకాలం ఎమ్మెల్యేలు వస్తున్నారని తెలిస్తే పోలోమంటూ వాలిపోయే నేతలు ఇప్పుడు నిరుత్సాహంతో స్థబ్దతో ఉండిపోతున్నారు.

**దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యేలు..**

రిజర్వేషన్ల ప్రక్రియలో జోక్యం చేసుకుని తమకు అనుకూలంగా చేయిండంలో ఎమ్మెల్యేలు పట్టనట్లు ఉండిపోయారు. ఇంతకాలం తాము చేసిన సేవంతా కంచి గరుడ సేవగా మారిందంటూ ఆశావహులు ఆవేదన వ్యక్తం

మిగతా 2లో

# దసరా ఉత్సవాలకు సొంతూరికి సీఎం

- సీఎం రేవంత్ రెడ్డి రాకతో సందడిగా మారిన కొండారెడ్డిపల్లి గ్రామం
- సాయంత్రం కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి జమ్మి పూజ



**వంగూరు సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తనసొంత గ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆయన గురువారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోగా స్థానిక అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవిఎన్ రెడ్డి నాయకులు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సీఎం రేవంత్‌రెడ్డిపై పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు. సాయంత్రం ముఖ్యమంత్రి తన సోదరులు తిరుపతిరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులతో కలిసి జమ్మి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గ్రామంతో పాటు రాష్ట్రం

మిగతా 2లో



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**కె.టి దొడ్డి సూర్య న్యూస్:** మండల కేంద్రము లో మండల స్థాయి నాయకుల కార్యకర్తల సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మన మండలం మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే బలపర్చిన అభ్యర్థిని

మిగతా 2లో

## దసరా ఉత్సవాలకు సొంతూరికి సీఎం

(మొదటిపేజీ తరువాయి)



సుభిక్షంగా ఉండాలని అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలలో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత గ్రామంలో దసరా ఉత్సవాల్లో పాల్గొనడంతో సందడి నెలకొనడంతో పాటు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికార యంత్రాంగం కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తిరిగి సీఎం రాత్రి 8:30 గంటలకు కొడంగల్ కు రోడ్డు మార్గమున బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి)

గెలిపించి మన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది కాబట్టి గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి పిలుపునిచ్చారు. నా ఎమ్మెల్యే ఎన్నికలలో నా గెలుపు కోసం కృషిచేసి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడు మీ ఎన్నికలు స్థానిక సమస్య ఎన్నికలు రావడం జరిగింది. ప్రతి ఒక్కరికి అవకాశాలు వచ్చే విధంగా వారి గ్రామాల రిజర్వేషన్లు అనుకూలంగా స్థానిక నాయకత్వం బట్టి ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచుల అభ్యర్థులను గెలిపించి భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**గోపాలపేట, సూర్య :** మండల పరిధిలోని మున్నూరు గ్రామానికి చెందిన కావాలి గోవిందు (34) హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కావలి గోవిందు ఆర్థిక ఇబ్బందులతో సెప్టెంబర్ 22వ తేదీ న తన వ్యవసాయ పొలం దగ్గర గడ్డి మందు తాగగా అతనిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు భార్య కావలి బేబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా గాంధీ జయంతి



**రేవల్లి సూర్య :** రేవల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామంలో చైతన్య యోజన సంఘం అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాజా సంఘ సభ్యులతోపాటు గ్రామస్తులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అడియాశలు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుండగా మరోవైపు ఎమ్మెల్యేల పరిస్థితి అగమ్యగోచరంగా మారినట్లు తెల్సింది. రిజర్వేషన్ల సమయంలో తమ మాట చెల్లు బాటు అవుతుందని నమ్ముకున్న కార్యకర్తలకు తమకోసం కష్ట పడ్డ వారి రుణం తీర్చుకునేందుకు అవకాశం ఉంటుందని భావించిన ఎమ్మెల్యేలకు ఇటు అధికారులకు సూచించలేక కార్యకర్తలకు జవాబు చెప్పలేని పరిస్థితి కుడితిలో పడ్డ ఎలకల్లా మారినట్లు తెలుస్తుంది. ఉమ్మడిజిల్లాలోనే గాక రాష్ట్రవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేల పరిస్థితి ఇలాగే మారిందన్న ఆవేదనలు బహిరంగంగానే వ్యక్త మవుతున్న విషయం తెల్సిందే. రిజర్వేషన్ల సమయంలో జోక్యం చేసుకునేందుకు ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నాలు ఏవీ ఫలించనట్లు తెల్సింది. రిజర్వేషన్ల కెటాయింపు వేళ సంబందిత జిల్లా ఉన్నతాదికారులు సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్‌చేసుకున్నట్లు తెల్సింది. ఎదోరకంగా లైన్‌లోకి తీసుకున్నా వివరాలు వెల్లడించడానికి అనుకూలంగా వ్యవహరించడానకి ససేమిరా అన్నట్లు తెల్సింది. ప్రభుత్వ గైడ్‌లైన్ ప్రకారమే తాము చేస్తున్నామని ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా తమకు ఇబ్బంది కల్గుతుందని నిర్మొహమాటంగా చెప్పినట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వాపోతున్నట్లు సమాచారం . ఇటు కార్యకర్తలకు చెప్పుకోలేక ముఖ్యమంత్రి వద్ద తమ ఆవేదన వ్యక్తం చేయలేక వారిలో వారే సతమత మవుతున్నట్లు కూడా తెల్సింది.

***అసంబద్ధంగా రిజర్వేషన్లు..*** ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఏంటి అదికారులు చేసిన రిజర్వేషన్లు ఏంటన్న విషయాన్ని పక్కన పెడితే రిజర్వేషన్లఅ ప్రక్రియ నేతలకు తలనొప్పిగా కొన్ని చోట్ల అపహాస్యంగా మారినట్లు తెలుస్తుంది. కొన్ని గిరిజన తాండాలలో ఎస్సీలకు పూర్తిస్థాయి గిరిజన ప్రాంతాలు అంటే అచ్చంపేట నియోజక వర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఓసిలకు రిజర్వేషన్లు చేయడం గందరగోళంగా మారినట్లు తెల్సింది. ఇంతకాలం పదవుల అశతో పనిచేసిన గ్రామస్థాయి నేతనుండి జిల్లా స్థాయి నేతవరకు అసంతృప్తితో ఎమ్మెల్యేలకు ముఖం చూపడానికి కూడా అయిష్టంగా ఉన్నట్లు తెలుస్తుంది.

***బడానేతల బాధలు..*** వార్డు సభ్యుడు, సర్పంచ్, ఎంపిటిసి జడ్పీటీసిల మాట

ఇలా ఉండగా నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు నాలుగు జిల్లాలకు చెందిన ముఖ్యనేతలు మాజీలు, మంత్రి అనుచరులు వేసిన మాస్టర్‌ప్లాన్‌లన్నీ మట్టిలో కల్సిపోయాయంటూ బాధపడ్తున్నట్లు తెల్సింది. ఓమాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి కుటుంభ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిది ప్రస్తుత మంత్రి అనుచరుడు ఎంతకాలంగాజిల్లా పరిషత్ పీఠంపై నిఘా వేసి ఉంచి ఆమేరకు ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న ఓ మాజీ ఎమ్మెల్యే ఏకంగా రాష్ట్ర మంత్రి ఒకరిని కల్సి తనను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని కోరడం బహిరంగ రహస్యం. సదరు నేత ఓ మాజీ మంత్రి కుటుంభంనుండి జడ్పి చైర్మన్ పదవిఆశిస్తున్న యువనేతకు సంబందించి మీడియాలో వరస కథనాలను వచ్చేలా చూడటం కూడా బహిరంగ రహస్యం. జడ్పిచైర్మన్ పదవికోసం పార్టీ మారేందుకు విశ్వప్రయత్నాలు చేసిన సదరు నేత ఉన్నపార్టీనుండిఅయినా పోటీ చేసి జడ్పిసీటుకోసం పోటీ పడేందుకు సిద్దమయ్యారట. పార్టీమారేందుకు పరిస్థితులు అనుకూలిం చకపోవడం ఉన్న పార్టీలోనే ఓ ప్రయత్నం చేసేందుకు అవకాశంలేకుండా బిసి మహిళకు రిజర్వుకావడంతో పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. ఇక ఇప్పటికే జడ్పిలో ఓ ఉన్నత పదవి అలంకరించిన బిసి నేత ,మండల స్థాయి పదవి అనుభవించిన మంత్రి అనుచరుడు బిసి నేత ఆశలుకూడా గల్లంతయ్యాయి.

***కొంగుచాటు తప్పదా?..*** జిల్లాపరిషత్ చైర్మన్ పదవిగతంలో ఎస్సీమహిళకు కెటాయించడం జరిగింది. ఈ పర్యాయం రిజర్వేషన్ ఏ వర్గానికి వస్తుందో తెలియనప్పటికి ఎవరికి వారు తమకుఅనుకూలంగానే ఉంటుందన్న ఆశతో ప్రయత్నాలు కొనసిగిస్తూ వచ్చారు. చైర్మన్ పదవికోసం ఎంతోకాలంగా లాబీయింగ్‌చేస్తున్న ఓసి, బిసి నేతల ఆశలు అడియాశలు కావడమేగాక బిసిమహిళకు రిజర్వుకావడంతో ఇంతకాలం వివిధ రాజకీయపవదవులు అనుభవించిన బిసిఆశావహ నేతలు కూడా డీలా పడిపోయారు.ఈ రిజర్వేషన్ పరిస్థితిని జీర్ణించుకోలేకపోయినా ఇందులో కొందరు తమసతీమణులను బరిలోకి దించేందుకు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక కొత్తగా కొందరు రియలెస్టేట్ వ్యాపారులు ,కొత్తగా బరిలోకి రావాలనుకున్న వారు సైతం తమ తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు.

# ఎర్రవల్లి మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో భారీగా చేరికలు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీజేపీ మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు రావడం జరిగింది. వీరితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు రామంజనేయులు సమక్షంలో 50 మంది కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ విషయమై రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ పాలననచ్చి కొండేరు గ్రామంలోని యువత బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి అభివృద్ధి పథకాలు గ్రామాల అభివృద్ధి పేద మధ్య తరగతి కుటుంబాల వార్షిక ఆదాయం 12 లక్షల రూపాయలు సంపాదించే వారికి టాక్స్ మినహాయింపు, అదేవిధంగా పహాల్గంలో జరిగిన ఉగ్రదాడి మన భారత ఆర్మీ పాకిస్తాన్ కి దిటుగా సమాధానం ఇస్తూ ఆపరేషన్ సింధూర్ విజయవంతం, జి ఎస్ టి ప్రతి ఒక్క కుటుంబానికి ఎంతో ఊరట మెడికల్ వాహనాలు కిరాణం మరియు రైతులకు పెస్టిసైడ్ మండల పైన నిత్యవసర ధరల పైన ఎంత ఊరట నిస్తుంది అన్నారు. త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ పథకాలను తెలియజేస్తూ ముందుకు వెళుతూ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేష్ విజయ్ మహేష్ పరుశరాం నరేష్ మహేష్ రాముడు బీసన్న వెంకట్రామిరెడ్డి యాదగిరి నరేష్ శివ మహేష్ మాదిలెట్టి విజయ్ బీమేష్ మునివర్ధన్ రాజు వీరేష్ గౌడ్ పవన్ మలేష్ సురేష్ రామకృష్ణ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య సమాజ మందిరంలో ఘన దసరా ఉత్సవాలు

### - వైదిక హెూమం, ధ్వజారోహణ, అశ్వరూఢ కాషాయ ధ్వజ ఊరేగింపు ఆకట్టుకుంది



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని ఆర్య సమాజ మందిరంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సమాజ ప్రధాన్ కనకప్ప ఆర్య ఆధ్వర్యంలో వైదిక హెూమం నిర్వహించి, భక్తులందరి మంగళం కోసం ప్రార్థనలు చేశారు. మందిర ప్రాంగణంలో సామూహికంగా ఓం ధ్వజగీతం ఆలపించి, కాషాయ ధ్వజారోహణ ఘనంగా జరిగింది. అనంతరం దసరా ఉత్సవాల ప్రాముఖ్యతను ఆర్య బంధువులకు వివరించారు. సాయంత్రం అశ్వరూఢ కాషాయ ధ్వజ ఊరేగింపు కార్యక్రమం గ్రామ ప్రధాన రహదారుల గుండా మాధవ ప్రాంగణం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, జ్ఞానేశ్వర్, వెంకటేష్, దివాకర్, సుధాకర్ రావు, బాల్ రాజ్, పాల్గొన్నారు.

## నేడు ఉప్పునుంతల కాంగ్రెస్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నేడు ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అచ్చంపేట నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు, ముఖ్యకార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ బలోపేతం దిశగా ఈ సమావేశం చర్చలకు వేదిక కానుందని తెలిపారు.

## శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో వైభవంగా విజయదశమి వేడుకలు



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం విజయదశమి పురస్కరించుకుని శమీ పూజను ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు వనం పర్వతాలు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ మహిళా సంఘం అధ్యక్షులు దాస పత్రి శకుంతల చిలువేరు ధనరాజ్ కర్నాటి రాములు వేణు నారాయణ నరసింహ మల్లయ్య మరియు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేవరకద్ర అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం కావాలని ఈరోజు పార్టీలో చేరడం జరిగిందని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహదేవన్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, పార్టీ అధ్యక్షులు శేఖర్,గౌడ సంఘం అధ్యక్షులు ఎ. జనార్దన్ గౌడ్ గారు, గౌడ సంఘం కార్యదర్శి బలరాం గౌడ్ , గౌడ సంఘం ఉపాధ్యక్షులు పుల్లయ్య గౌడ్ , కోశాధికారి లచ్చ గౌడ్ , గౌడ సంఘం నాయకులు తిరుపతి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ పత్రిక జర్నలిస్ట్ రవికుమార్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం తిరుమలయ్య పల్లి గ్రామానికి చెందిన తీన్మార్ న్యూస్ దినపత్రిక జర్నలిస్ట్ రవికుమార్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వడ్డే కృష్ణ, సాయిబాబా, డైరెక్టర్ విజయ్, శ్రీధర్ రెడ్డి జర్నలిస్ట్ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ శతబ్ది ఉత్సవం



**రేవల్లి సూర్య :** ఈ విజయదశమి పండుగకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ ఏర్పడి నూరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగపూర్ గ్రామంలో విజయదశమి ఉత్సవం నిర్వహించబడింది. బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజేయ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం సమాజానికి ఏ నేర్పిస్తుంది అంటే క్రమశిక్షణను దేశం పట్ల గౌరవాన్ని, వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ నిర్మాణం అనే భావనతోటి పనిచేస్తామన్నది. ఏ దేశంలో అయినా ఇలాంటి సంఘాలు ఏర్పడిన అవి నూరు వసంతాలు నిర్విరంగా పనిచేసిన దాఖలాలు ఎక్కడ లేవు. కానీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘానికి గొప్పతనం నూరు వసంతాలు పూర్తి చేసుకున్నది. సంఘంలో గుర్తింపు కార్డు గాని సభ్యత్వం గానీ వ్యక్తి పూజ గాని ఏమీ ఉండవు. సంఘానికి గురువు ఎవరంటే ధర్మధ్వజం, అందరూ సంఘటితంగా ఐక్యమత్యంతో కలిసి ఉండాలని భారతదేశం దే దివ్య మానంగా వెలగాలని కోరుకుంటూ ఎన్నివిపత్తులు, ఎన్ని యుద్ధాలు వచ్చినా భారతదేశ ఆర్మీ జవాన్ల తర్వాత మేము సైతం అంటూ విపత్కర సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ ముందుంటుంది. ఎక్కడో మహారాష్ట్రలో నాగపూర్ లో 1925లో విజయదశమి రోజు ఆనాటి దేశ ప్రజలు, యువత లో దేశ భక్తి, ఐక్యమాత్యం పెంపొదిచేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ శాఖ ఏర్పడ్డది. గతంలో నాగపూర్ గ్రామంలో కూడా శాఖ కార్యక్రమాలు బాగా జరిగినాయి. మళ్లీ ఈరోజు ధర్మ ధ్వజాన్ని పెట్టి విజయదశమి ఉత్సహం నిర్వహించడం శుభపరిణామం అని అజేయ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్ గౌడ్, ఎక్కే జమ్ములు, పరుశరాములు, ఎక్కే గోపాల్, రాములు శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను సన్మానించిన బీజేపీ నాయకులు



**రేవల్లి సూర్య :** భారతీయ జనతా పార్టీ నాయకత్వం పిలుపుమేరకు విశిష్ట వ్యక్తులను సన్మానించడంలో భాగంగా శుక్రవారం నాగపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు మరియు భారత సైన్యంలో సేవలందించి పదవి విరమణ పొందిన వారికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశం పరిశుభ్ర భారత్గా ఏర్పడాలంటే ముందుగా పౌరులు వారి యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి రోగాలు దరి చేరవు. భవిష్యత్ ధనవంతులు ఎవరంటే ఆరోగ్యవంతులే. ఒకటి మన గ్రామాన్ని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యభారతగా ఎదగడానికి మన వంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది దానిలో భాగంగా గ్రామాల్లో ఉన్నటువంటి అనేక చెత్తాచెదారాన్ని తీసివేసి గ్రామ పంచాయతీ పరిసరాలను పరిశుభ్రం చేసే వారిని గుర్తిస్తూ వారికి శాలువా తో సన్మానం చేయడం జరిగింది.గ్రామానికి చెందిన ఎక్కే గోపాల్ దేశ సైన్యంలో సైనికునిగా పనిచేసి ఇటీవలే పదవి విరామన చేసి రావడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ ను కూడా శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాగపూర్ బూత్ అధ్యక్షులు దొడ్డి మల్లయ్య, కే.శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఒగ్గు పరశురాం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎక్కే.జములు, మల్లేష్ ,రామకృష్ణ, కే జయరాం, అంజి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శోభ భవాని మందిరంలో శమీ పూజ సందడి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో గురువారం విజయదశమి సందర్భంగా సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో భవాని దేవాలయంలో శమీ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, సమాజ అధ్యక్షుడు అశోక్ కుమార్ చౌదరి జమ్మి కొట్టి దసరా శుభారంభం చేశారు. అనంతరం భక్తులు జమ్మి ఆకులు తీసుకుని భవాని మాతకు సమర్పించి, ఒకరికి ఒకరు పెట్టుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజ పెద్దలు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం విజయం, శక్తి, ఐక్యతకు ప్రతీక. శమీ వృక్షాన్ని పూజించడం వలన కుటుంబాలలో ఐశ్వర్యం, సౌభాగ్యం నెలకొంటాయి అనిపేర్కొన్నారు. కార్యక్రమంలో సమాజ యువత ఉత్సాహంగా పాల్గొని, భక్తులకు సహకరించారు. దేవాలయం ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో కళకళలాడింది. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించగా, పిల్లలు సాంప్రదాయ దుస్తులతో పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకలో సమాజ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత వైభవోపేతం చేశారు.

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ దంపతులు



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానములో శుక్రవారం తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు ఈ సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషానిచ్చిందన్నారు స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటయ్య అర్చకులు పాల్గొన్నారు.

## విజయదశమి సందర్భంగా సమీ పూజ నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట సూర్యన్యూస్:** విజయదశమి ని పురస్కరించుకొని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవస్థానం నుండి ఉత్సవ విగ్రహాలను సీతారాముల గుట్టస్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాటుచేసిన సెమీ పూజలు చేయుటకు ఏర్పాట్లు చేసిన మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో భక్తజన సందోహం మధ్యన సెమీ పూజలు ఘనగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ,అనురాధ మేడం గార్లపాటి సుదర్శన్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు,దేవస్థానం అధ్యక్షులు శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, స్థానిక నాయకులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సెమీ పూజ కార్యక్రమం రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి శేఖర్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన మున్సిపల్ చైర్మన్ కి, కమిషనర్ మురళి కి, మున్సిపల్ శాఖ అధికారులు, కార్మికులు, ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, గోపాల్ రెడ్డి. మద్దెల రామనాథం, తిరుపతయ్య గౌడ్, శేఖర్, పోతుల శారదమ్మ, అప్ప శివ, సుంకరి బాలరాజు, తగరం శ్రీను, ఆకుల లావణ్య వెంకటేష్, రమేష్ రావు, మను ప్రసాద్, కో ఆప్షన్ సభ్యురాలు జీవనజ్యోతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిక



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు ఎ. జనార్ధన్ గౌడ్ , గౌడ సంఘం కార్యదర్శి బలరాం గౌడ్ , గౌడ సంఘం ఉపాధ్యక్షులు పుల్లయ్య గౌడ్ , కోశాధికారి లచ్చ గౌడ్ గౌడ సంఘం నాయకులు తిరుపతి గౌడ్ , బాలా గౌడ్, మన్నెం గౌడ్, గణేష్ గౌడ్, నరేష్ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు, గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మహాదేవన్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ శేఖర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**మహాబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



మల్దకల్ సూర్య న్యూస్: తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ పిల్లలు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని శేషంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట్ పరీక్ష పాసై ఎంబీబీఎస్ సీటు సాధించారు. గ్రామానికి చెందిన అనన్య తండ్రి సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి తండ్రి పాపిరెడ్డి లకు మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో, శ్రీలత తండ్రి ఈదుల బాయి ధర్మన్న కు సంగారెడ్డి ఎమ్మెన్నార్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు రాగా విజయదశమి పర్వదినం రోజున ముగ్గురు విద్యార్థులను సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ముగ్గురుకి ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించారని అభినందించారు. గ్రామంలో కష్టపడి చదివి ఇంకా అనేకమంది విద్యార్థులు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్, సంజీవరెడ్డి, పాపిరెడ్డి, ధర్మన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన బిజ్వారం ఆణిముత్యం : ఎస్ హేమీమ



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన రాజానందం,శాంతమ్మ దంపతుల కూతురు ఎస్. హేమీమ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన నీటి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వం కోటాలో కరీంనగర్ జిల్లా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించింది. విద్యార్థిని ఎస్. హేమీమ విద్యాభ్యాసం మొత్తం కూడా కొత్తకోట, నాంచార్, గౌలిదొడ్డి ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడం అందరికీ ఆదర్శనీయం, ఈ సందర్భంగా విద్యార్థిని హెమీమ మాట్లాడుతూ ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీటు రావడం ఆనందంగా ఉందని అన్నారు. నాన్న ఆశయం నేను ఉన్నతమైన డాక్టర్ ని కావాలని చిరకాల కోరిక అని తెలిపారు. అలాంటిది ఎంబిబిఎస్ కోర్సు పూర్తి చేసి మాలాంటి పేద ప్రజలకు వైద్యం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ప్రతి విద్యార్థిని విద్యార్థులు కూడా సమయాన్ని వృధా చేయకుండా తల్లిదండ్రుల కష్టాన్ని వంపు చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను ఆదిరోహించాలని కోరారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు



**కోస్గి సూర్య న్యూస్:** దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్న ప్రజలు విజయదశమి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. గురువారం కోస్గి పట్టణంలోని రాంలీల మైదానంలో జరిగిన దసరా పండగ ఉత్సవాలలో పట్టణ, సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల ఉత్సవాలలో భాగంగా హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ సేవలు అనన్య సామాన్యమని అన్నారు. యువకులు, పెద్దలు, మహిళలు అందరూ దేశం పట్ల విధేయత కలిగి ఉండాలని,ధర్మాన్ని కాపాడటానికి తమవంతు తోడ్పాటు అంధించాలని అన్నారు. అనంతరం 25 అడుగుల రావణ సురుని విగ్రహాన్నీ దహన చెసి దసరా సంబరాలు జరుపుకున్నారు. బంధు మిత్రులతో కలిసి రాంలీల మైదానం చేరుకున్న పట్టణ వసూలు శమి వృక్షాలకు పూజలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఐజ దసరా వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### - గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు



**ఐజ సూర్య న్యూస్:** ఏ రంగంలోనైనా కొన్ని జ్ఞాపకాలు మరపురావు, హృదయంలో నుంచి మాసిపోవు, అలాంటి ఒక అరుదైన జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు. 13 సంవత్సరాల క్రితం 2012లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టిడిపి అగ్ర నేత నారా చంద్రబాబు నాయుడు అనంతపూర్ జిల్లా హిందూపూర్ లో పాదయాత్రను ప్రారంభించారు. సరిగ్గా ఆ ఏడాది 22వ తేదీన తెలంగాణలోని ఐజ ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడే బస చేసి 24వ తేదీన అక్కడి స్వయంభూ తిమ్మప్ప ఆలయం వద్ద జరిగిన దసరా వేడుకల్లో, శమీ పూజలో పాల్గొన్నారు. పార్టీ అప్పటి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత లోకేష్ కూడా పాల్గొన్నారు. అయితే నేడు చంద్రబాబు నాయుడు పాదయాత్ర మొదలుపెట్టిన గాంధీ జయంతి, ఆయన తెలంగాణలో అడుగుపెట్టిన దసరా పండుగ ఒకేరోజు రావడం చాలా అరుదైన క్షణమని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అభిప్రాయపడ్డారు. అందుకే స్వయంగా అక్కడికి వెళ్లి షమీ పూజలో పాల్గొన్నారు. ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు రూ. 35 లక్షలు అభివృద్ధి నిధులు స్థానికుల విజ్ఞప్తి మేరకు టిటిడి నుండి ఇచ్చినట్లు తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ప్రతి ఏడాది మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు శమీ పూజలో ఇక్కడ పాల్గొంటున్నారు. గురువారం జరిగిన షమీ పూజలో నేతలు సుధాకర్ గౌడ్, రామచంద్రారెడ్డి, గోవిందు, గద్వాల ఇంచార్జి గంజిపేట రాములు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు



**మదనాపురం సూర్య:** వనపర్తి జిల్లా మదనపురం మండలం శంకరంపేట గ్రామ సమీపంలోని సరళ సాగర్ డ్యాం దిగువన చేపల వేటకై వెళ్లి శంకరంపేట గ్రామానికి సమీపంలో కొత్తకోట పట్టణానికి చెందిన పుట్టమోని శేఖర్ తండ్రి పుట్టమోని బుచ్చన్న చేపల వేటకై ఇద్దరు కుమారులు తమ్మునితో కలిసి చేపల షికారికై వెళ్ళాడు వల తట్టుకోవడంతోశేఖర్ తప్పిద్దామని నీటిలోకి దిగగా లోపల వల తట్టుకొని ఎంతసేపటికి రాలేకపోయారు శేఖర్ కు ఈత అంతంత మాత్రమే వస్తుందని తెలిపారు. కుమారులు ఏడుస్తూ మనం ఇంకా రాలేదని వేయడంతో మదనాపురం పోలీసు బృందం వచ్చి తనిఖీ చేయగా ఎంతసేపటికి దొరకలేదు శేఖర్ రాజు కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## రక్త దానం ప్రాణ దానం : వనపర్తి జిల్లా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** భారస జిల్లా అధికార ప్రతినిధి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్న బారాస రాష్ట్ర సమితి రేపు నాలుగవ తేదీ మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అనేక సామాజిక కార్యక్రమాలు వనపర్తి పట్టణ శాఖ మరియు వనపర్తి బారాస జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, యువత అధ్యక్షులు, సూర్యవంశం గిరి వనపర్తి మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, తెలియజేశారు కార్యక్రమం వివరాలు రేపు ఉదయం 8 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ల పంపిణీ అనంతరం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహం దగ్గర రక్తదాన శిబిరం నిర్వహించబడును జిల్లాలోని యువకులందరూ ఈ రక్త దాన శిబిరంలో పాల్గొని సమాజానికి ఉపయోగపడే విధంగా అందరూ పాత్ర పోషించాలని వనపర్తి నియోజకవర్గంలో ఏ క్షతగాత్రులు కూడా రక్తంలేక మరణించకూడదని ఒకసారి సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వారు తెలియజేశారు ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలోని యువత అందరూ కూడా స్వచ్ఛందంగా రకరదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఎల్వోసి అందజేత - ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన బుదగజంగం దీపిక తీవ్ర అనారోగ్యానికి గురైన సందర్భంగా వారి ఆర్థిక స్థితి గతులను తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు సత్యానారాయణ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, చిన్నారి మెరుగైన చికిత్స కోసం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎల్ఓసి 1,50,000 రూపాయలు మంజూరు చేయించి,నేడు వనపర్తి లో వారి నివాసంలో చిన్నారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందచేశారు.తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు. రామ్మోహన్ రెడ్డి, భగవంతు నాయుడు, బాలరాజు యాదవ్, ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాకృష్ణ దేవరాయతో సమావేశమైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

### - పలు అభివృద్ధి పనులపై చర్చించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు తో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణదేవరాయ కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వనపర్తి సంస్థానాధిపతుల కాలం నుంచి నేటి వరకు ఉన్న పలు అభివృద్ధి అంశాలపై వారు చర్చించుకున్నారు అనంతరం రాజావారు ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**
**- గట్టు, కె.టి దొడ్డి మండల నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పిలుపు**

**గద్వాల సూర్య న్యూస్ :** శుక్రవారం గద్వాల నియోజకవర్గంలో గట్టు, కె.టి దొడ్డి మండల కేంద్రము లో మండలంలోని స్థాయిలో నాయకులు కార్యకర్తలు సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మన మండలం మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే బలపర్చిన అభ్యర్థిని గెలిపించి మన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది కాబట్టి గ్రామంలో ప్రతి చోట చర్చను పెట్టాలి గతంలో నాయకులు గ్రామాలను ఏ విధంగా చూసేవారు ఎమ్మెల్యే గెలిచిన ఈ ఏడేళ్ల కాలంలో గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారు తన వంతు సహకారంతో ప్రభుత్వాల సహకారంతో అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మంచి సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేసి గెలిపించుకుని ఎమ్మెల్యేకి నాయకత్వంలో గ్రామాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేసే నాయకుని గెలిపించుకోవాలని తెలిపారు. గ్రామాలలో వర్గ విభేదాలు ఎన్ని ఉన్న వాటిని పక్కకు పెట్టి ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థిని గెలిపించి గ్రామంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది కాబట్టి గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు వచ్చే విధంగా వారి గ్రామాల రిజర్వేషన్లు అనుకూలంగా



స్థానిక నాయకత్వం బట్టి ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచుల అభ్యర్థులను గెలిపించి భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలవేళ బిజెపిలోకి భారీ చేరికలు

## - తనగల గ్రామంలో భారీగా బీజేపీలోకి చేరికలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల గ్రామంలో నాయకులు మాజీ ఎంపీటీసీ నరేష్ , రవిగౌడ్ ,రాజుగౌడ్ శంకరన్నగౌడ్,సిద్దయ్యగౌడ్ ,నరేంద్ర తో పాటు 100 మందికి పైగా బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్ రామచంద్రారెడ్డి కొత్తగా చేరినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరుతున్నాయి. జిల్లాలో బీజేపీ పాలమూరు ఎంపీడికే అరుణమ్మ నాయకత్వంలో రోజురోజుకు పార్టీ శరవేగంగా దూసుకెలుతుంది. బీజేపీ తీసుకొస్తున్న పథకాలు కులమత భేదాలు గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల ఆర్థిక శక్తివంతం, యువతకు ఉపాధి కల్పన, అన్ని రంగాల్లో బీజేపీ ముందంజలో ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో బీజేపీ వైపు ఆకర్షితులవడం సహజం, భవిష్యత్తులో తనగల గ్రామం అభివృద్ధి చెందడానికి బీజేపీ తప్ప మరే పార్టీకి శక్తి లేదన్నారు. ఈ చేరికలతో తనగల గ్రామంలో బీజేపీ మరింత బలపడిందని, ప్రజల సమస్యలను పరిష్కరిం చడానికి పార్టీ అంకితభావంతో పనిచేస్తుందని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, మధుసూదన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ఐజ పట్టణ అధ్యక్షులు భగత్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ హరికృష్ణ, రంజిత్, పటేల్, మాజీ మండల అధ్యక్షులు నరసింహులు, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, భీమన్న తదితరులు ఉన్నారు.

## ఎంబిబిఎస్ చదువు కోసం విద్యార్థికి ఎమ్మెల్యే జిఎంఆర్ 50 వేల ఆర్థిక సహాయం



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన సామేలు కుమార్తె జోన రేచల్ కష్టపడి చదివి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది తల్లిదండ్రులు తమ కూతురును కూలి పనులు చేసి చదివించారు ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారి కుటుంబ సభ్యులు కాలేజీ లో ఎంబిబిఎస్ చదువు కోసం ఫీజు కట్టలేని పరిస్థితుల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ ను కలవడంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఎంబిబిఎస్ విద్యార్థిని జోన రేచల్ ఫీజు నిమిత్తము రూ 50 వేల రూపాయలు ఆర్థిక సాయం ను విద్యార్థికి అందజేశారు భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు 50, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ కు విద్యార్థిని జోన రేచల్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు అక్బర్ ఎస్ శేఖర్ చాకలి అశోక్ కుమార్ సొలోమోను సాగర్ తదితరులు ఉన్నారు.

## గోదారోళ్లకు దీటుగా తెలంగాణ శైలిలో 101 రకాల శాఖాహార పిండివంటలతో కొత్త అల్లుడికి విందు భోజనం



**కొత్తకోట రూరల్ సూర్య :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ కుటుంబ సభ్యులు అయిన గుంత సహన సురేష్ దంపతుల కూతురు సింధు ను గత నెలలో వరంగల్ పట్టణానికి చెందిన లిఖిత్‌కు ఇచ్చివివాహం జరిపించారు. పెళ్లయిన తర్వాత మొదటి పండగ విజయదశమికి అల్లుడు ఇంటికి రాగా పసందైన వంటలతో కొత్త అల్లుడికి విందు భోజనం ఏర్పాటు చేయాలని మర్యాదలలో గోదావరి జిల్లాల వారికి దీటుగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన నూట ఒక్క రకాల పిండివంటలతో విందు భోజనం ఏర్పాటు చేసి భారీ అరిటాకులో వడ్డించి విందు ఏర్పాటు చేశారు. ముందే తెలివిలో చతురుడు అయిన అల్లుడు దసరాకు సరదాగా మామగారిని ఆటపట్టించాలని అన్ని ఒక్కొక్కటిగా లెక్కించడం మొదలుపెట్టాడు తీరా చూస్తే 101కి బదులుగా 100 రకాల పిండి వంటలు మాత్రమే ఉండడంతో అల్లుడు మామను ఎలాగైనా సరదాగా మామను మారాం చేయాలనే ఉద్దేశంతో ముందుగా చెప్పినట్టుగా నూట ఒక్క రకాలు కావాల్సిందేనని పట్టుబట్టాడు లేనిపక్షంలో తులం బంగారం ఇవ్వాలని అడగడంతో విధిలేని పక్షంలో అడిగింది ముందే కొత్త అల్లుడు అని తులం బంగారం ఇవ్వక మామగారికి తప్పలేదు.

## వనపర్తి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి సూర్య ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. గురువారం జరిగిన దసరా పర్వదినాన్ని వనపర్తి సంస్థ రాజా కృష్ణదేవరావు, వారి కుమారుడు ఆరుద్ర రాజా, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి తో కలిసి మేఘారెడ్డి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి సంస్థాన భవనం నుంచి జమ్మి చెట్టు వరకు ఊరేగింపు వెళ్లి అనంతరం జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ, "వనపర్తి నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జమ్మి చెట్టు వద్ద వనపర్తి పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు జమ్మి పూలు సమర్పించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ యువతకు ప్రోత్సాహం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని పదో వార్డులో దసరా పండుగ సందర్భంగా ఎస్ఆర్పిఎల్ యుత్ ఆధ్వర్యంలో సీజన్10 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మొదటి స్పాన్సర్ గా వ్యవహరించారు. విజేతలకు కప్పుతో పాటు మొదటి నగదు రూ,5వేలు అందజేశారు. ఓజి వారియర్స్ మొదటి బహుమతి గెలుచుకోగా,జికేఎస్ రన్నరప్ గా నిలిచింది. క్రీడల ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న అక్కి శ్రీనివాస్ గౌడ్ కు ఎస్ఆర్పిఎస్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మహేంద్ర నాథ్ తపన

- 75 ఏళ్ల గాంధీ స్మారక హాస్టల్ వేడుకలు
- ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బొగుడ గ్రామానికి చెందిన మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ గారు స్థాపించిన గాంధీ స్మారక హాస్టల్ 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దసరా సంతోష కూట ఉత్సవాలతో కలిపి ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత డి.జి.పీ డా. పుట్టపాగ రవీంద్ర నాథ్, డా. రాఘవులు హాజరై మాట్లాడారు. మాజీ మంత్రి కీర్తిశేషులు మహేంద్ర నాథ్ పేద విద్యార్థుల విద్య కోసం చేసిన కృషిని, ఆయన ప్రారంభించిన వసతిగృహాలు ఎందరో విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాయని గుర్తుచేశారు. ఆయన కృషిని అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. 1985లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు నాగర్ కర్నూల్ లో చేసిన హాస్టల్ ప్రయోగాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఈ రోజున గురుకులాల రూపంలో వేలాది మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాంధేయవాది జి.వి.సుబ్బారావు, హాఫీజ్ ఖాన్, అబ్దుల్లా ఖాన్, వార్డెన్ చెన్నయ్య, విద్యావేత్త భగవేణి నర్సింహ్మలు, రచయిత గుడిపల్లి నిరంజన్, పోలే రవికుమార్, నిరంజన్ రెడ్డి, పోలే నరేందర్ తదితరులను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు తమ అనుభవాలను, మహేంద్ర నాథ్ గారి సేవా తపనను, రాజకీయ సామాజిక దృష్టికోణాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. కార్యక్రమంలో ఐక్యత సమాజ సంస్థ అధ్యక్షుడు కళ్యాణం నరసింహ, కార్యదర్శి భగవేణి నర్సింహులు, ఉపాధ్యక్షులు ఎ.బాలరాజు, కోశాధికారి సంకటి బాలరాజు, కవులు, కళాకారులు, మహేంద్ర నాథ్ అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండల కేంద్రంలో ఘనంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు గ్రామ యువ నాయకుడు తన్నీరు అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి రివర్స్ పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమానం 5000 రెండో బహుమతి 2000 మూడో బహుమతి ?1000 గా ప్రకటించారు ఈ రివర్స్ పోటీలో మొదటి విజేతగా సూర్యవంశం ఈశ్వర్,రెండో విజేతగా పాండు, మూడో విజేతగా మస్తాన్ బాబా, విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ సత్య రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, వాకిటి నరేష్ కుమార్, పురుషోత్తం రెడ్డి, ట్రాక్టర్ రాజు, ట్రాక్టర్ నాగన్న, సింగిరెడ్డి కురుమూర్తి గ్రామ ప్రజలు యువకులు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సమరసతా సాధనే లక్ష్యం

- మరికల్ ఆకట్టుకున్న అతిపెద్ద భగవద్వజం



**మరికల్ సూర్య న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో పూర్తి గణవేష్ తో పతసంచలనం ,(ర్యాలీ)నిర్వహించారు. అనంతరం సంఘస్తాన్ కు చేరుకుని శమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి పై కాషాయ భగవ ద్వాజాన్ని ఆవిష్కరించారు. మరికల్ మండల కేంద్రంలో 80 ఫీట్ల అతి పెద్ద కాషాయ ద్వజాన్ని ఆవిష్కరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు కొన్ని దుష్ట శక్తులు ఆర్ఎస్ఎస్‌ను అడ్డు కావాలని చూసి ఎన్నో ఇబ్బందులకు గురి చేశాయని అన్నారు. దేశ సేవ లక్ష్యంగా దేశ భక్తితో శంఘ కార్యకర్తలు అడ్డంకులు తొలగించుకుని భారత మాత సేవలో తరిస్తూ వంద ఏళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. నేడు దేశాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రస్థానం లో నిలుపడమే సంఘం లక్ష్యమని అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త కంకణ బద్దులు కావాలని ప్రధానంగా స్వదేశీ నీ ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే కుల వివక్ష లేని సమరశతా భావన తీసుకురావాలని ఇంటి లోపలే కులం బయట అందరం హిందువులం అనే స్ఫూర్తిని తీసుకురావాలని అన్నారు. భారత దేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలుపడమే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలని సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల ర్యాలీలో గ్రామస్తులు పూలు చల్లి స్వాగతించారు.

# విజయదశమి శోభ భవాని మందిరంలో శమీ పూజ సందడి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో గురువారం విజయదశమి సందర్భంగా సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో భవాని దేవాలయంలో శమీ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, సమాజ అధ్యక్షుడు అశోక్ కుమార్ చౌదరి జమ్మి కొట్టి దసరా శుభారంభం చేశారు. అనంతరం భక్తులు జమ్మి ఆకులు తీసుకుని భవాని మాతకు సమర్పించి, ఒకరికి ఒకరు పెట్టుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజ పెద్దలు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం విజయం, శక్తి, ఐక్యతకు ప్రతీక. శమీ వృక్షాన్ని పూజించడం వలన కుటుంబాలలో ఐశ్వర్యం, సౌభాగ్యం నెలకొంటాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాజ యువత ఉత్సాహంగా పాల్గొని, భక్తులకు సహకరించారు. దేవాలయం ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో కళకళలాడింది. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించగా, పిల్లలు సాంప్రదాయ దుస్తులతో పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకలో సమాజ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత వైభవోపేతం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండలో బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మినిగి బురాన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంతో దేవరకద్ర మాజీ శాసనసభ్యుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డిలు విచారం వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి రూ. పదిహేను వేలు ఆర్థిక సాయం పంపించారు. అదేవిధంగా గుడిబండ, శాఖాపూర్ గ్రామాలకు చెందిన బంధువులు, సన్నిహితులు కావలి నాగరాజు, ఇ. రాజేందర్, ప్రణయ్ కుమార్ నాగన్న యాదవ్, మద్ద నాగన్న లు కలిసి రూ.15000 సేకరించి శుక్రవారం మృతునికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు టి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, గుడిబండ, శాఖాపూర్ మాజీ సర్పంచులు భాస్కర్ నాయుడు, గోదా జయన్న గౌడ్, వాకిటి శ్రీనివాసులు, విజయభాస్కర్, కావలి నాగరాజు, భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పెరుగుతున్న కుక్క కాటు కేసులు

**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలో కుక్కకాటు కేసులు అధికమవుతున్నాయి, గత రెండు రోజులుగా 18కేసులు నమోదయ్యాయి, వీధికుక్కల దాడుల వల్లప్రజలు ముఖ్యంగా పిల్లలు, మహిళలు ప్రమాదానికి గురవుతున్నారు. రేబిస్ వంటి వ్యాధుల నివారణ లక్ష్యాలకు ఈ పరిస్థితి ఆందోళన కలిగించేలా ఉంది.శుక్రవారం ఒక్కరోజే మండల పరిధిలోని కామారం, నవాబుపేట, కాకర్లపహాడ్, కూచూర్, మరికల్, ఫతేపూర్, హన్మసానిపల్లి, కొల్లూర్, రుద్రారం, కారుకొండ గ్రామాలలోని ప్రజలు కుక్కకాటు గురై మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం రావడం జరిగింది.ఈ విషయంపై మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ..ఈ మధ్యకాలంలో కుక్కకాటు కేసులు పెరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా చిన్నపిల్లలను ఒంటరిగా వదిలిపెట్టరాదని అన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు. కాంగ్రెస్ నాయకులు గాదరి కిషోర్**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన మొల్లకుంట కార్తీక్ బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందాడు. వైద్య ఖర్చుల భారం కారణంగా కుటుంబానికి కష్టాలు ఎదురైన నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.41,000 ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ చెక్కును శుక్రవారం గాదరి చంద్రశేఖర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, యువత సీఎం రిలీఫ్ ఫండ్‌ను నిరుపేదలకు వరమని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కృతజ్ఞతలు తెలిపారు.ఈ సహాయానికి సహకరించిన గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు, జగదీశ్వర్ రావు సార్, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో గాదరి లింగమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ముచ్చపోతు తిరుపతయ్య, పావనం నరసింహ, బండమీది పరశురాముడు, చిన్న మాల పెద్ద నరసింహ, సల్వాది చిన్న నరసింహ, మొలకుంట పద్మ, మొలకుంట తిరుపతయ్య, మిద్దె రమేష్, బల్మూరి కొండలు, పల్లెమోని మల్లేష్, దాసరి మల్లేష్, మిరియాల నరసింహ, గుర్రాల వెంకటయ్యతో పాటు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుమశ్రీ ని సన్మానించిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ సుజన గారి చెల్లెలు సుమశ్రీ గారు %ఋా% గా ఎంపిక అయిన సందర్భంగా వారి నివాసానికి వెళ్ళి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి పగిడాల సుధామిని ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ గారు ఈ కార్యక్రమం లో డాక్టర్ శంభు శ్రీనివాస్,.డాక్టర్ సుకుమార్ మరియు సుధా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవత ఎల్లమ్మ గుడికి హుండీ వితరణ చేసిన గూడుషా



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో గ్రామ దేవత ఎల్లమ్మ గుడికి విజయదశమి రోజున హుండీ వితరణ చేసిన గూడుషా గ్రామంలోని ప్రజలందరి ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలతో సుఖశాంతులతో వెలగాలని ఎల్లమ్మ తల్లిని వేడుకొన్నారు. తదనానంతరం వాల్మీకి సోదరులు గూడుషా ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు చంద్రన్న, వెంకన్న, కురుమన్న, మొగిలన్న , చోటమియా, మహేష్, విజయ్, రాములు, మన్యం, రవి, గోపాల్, కేతపల్లి అంజన్న, గుంటూరు శీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట, సూర్య :** మండల కేంద్రంలోని రేకుల గడ్డ కాలనీకి చెందిన బత్తుల చంద్రయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవ దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న నాయకులు శేఖర్ కర్రోళ్ల బాలరాజు యం యాదగిరి నాగరాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ముగింపు



**రేవల్లి సూర్య :** మండల పరిధిలోని పలు గ్రామాలలో దేవి నవరాత్రుల సందర్భంగా భక్తులు దుర్గామాత విగ్రహాలు ఏర్పాటు చేయడం. అమ్మ వారిని ప్రతి రోజు ఒక అవతారం లో పూజలు నిర్వహించడం జరిగింది.అమ్మవారి కి భక్తులు నిష్టతో వడిబియ్యం పోయడం, ప్రసాదాలు చేయడం, చీరలు సమర్పించడం వంటి కార్యాలు ఎంతో భక్తి తో చేశారు. మండపల వద్దా కొందరు భక్తులు అన్నదానం చేశారు. నవరాత్రులు ముగియడం తో విజయదశమి రోజు అమ్మవారి విగ్రహాలు ఆయా గ్రామాల సమీపంలో ని చెరువు లు, నీటి మాడుగుల లొ నిమజ్జనం చేయడం జరిగింది.

## డీఎస్పీ కవితను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రేవల్లి సూర్య :** రేవల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవలే గ్రూప్ 1 లొ ర్యాంక్ పొంది డీఎస్పీగా ఉద్యోగం సాధించిన మండలంలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన మంద్ల కవితను వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కవిత భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని, మన మండలం నుంచి డీఎస్పీగా ఉద్యోగం సాధించి మండలానికి గుర్తింపు తెచ్చారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు బాల్ రెడ్డి రాజయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో సుఖ ప్రసవం



**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ లో గర్భిణి సుఖ ప్రసవం జరిగి పండంటి ఆడబిడ్డను జన్మనిచ్చింది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన సింధు మూడవ కాన్పు కోసం లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. వైద్య పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి సిబ్బంది ఇక్కడ ప్రసవం కావడం కష్టమని చెప్పి నాగర్ కర్నూల్ జనరల్ హాస్పిటల్ కి స్థానిక 108 లో రిఫర్ చేశారు. నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని108 అంబులెన్స్ లో నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో గర్భిణీ స్త్రీకి నొప్పులు అధికమైనట్లు 108 సిబ్బంది తెలిపారు. అంబులెన్స్ లో సకాలంలో వైద్య సేవలు అందించడంతో పండంటి ఆడబిడ్డను జన్మనిచ్చిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు.పండుగ రోజు పండంటి ఆడబిడ్డ పుట్టడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తపరిచారు.108 ఈఎంటి శివశంకర్, పైలట్ కిషోర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం చేసిన 2006 బ్యాచ్ విద్యార్థులు



**పెద్దమందడి, సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో ఎంబీబీఎస్ సీటు సాధించిన వంగూర్ దేవేందర్ యాదవును ఘనం2006 బ్యాచ్ ఫ్రెండ్స్ అందరూ కలిసి మెడిసిన్ సీట్ సాధించిన దేవేందర్ యాదవును ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న 2006 బ్యాచ్ స్టూడెంట్స్ శ్యాంసుందర్ రెడ్డి, పి గోపాలకృష్ణ,జి.విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, పి.శివయ్య ఓ.రామకృష్ణ,తదితరులు స్కూల్ ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

## ఐజలో పాముకాటుకు గురై రైతు మృతి



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణానికి చెందిన రైతు కుమ్మరి గోపాల్ వ్యవసాయ పొలంలో పాముకాటుకు గురవ్వగా వెంటనే గమనించిన స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించగా ఆసుపత్రిలో సరైన చికిత్స అందుబాటులో లేనందున కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచనల మేరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రోజున మరణించారు అని మృతుడి బంధువులు తెలిపారు.మృతి చెందిన కుమ్మరి గోపాల్ కి ముగ్గురు సంతాన ఇద్దరు అమ్మాయిలు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు పెద్దదిక్కును కోల్పోవడంతో ఒక్కసారిగా దిక్కుతోచని పరిస్థితిగా అయ్యింది. ఈకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కోరారు. అలాగే స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు ఉంచాలని సరైన సౌకర్యాలు ఉండి ఉంటే ఈరోజు ఈ రైతు బతికే వారని వాపోయారు.

## పండగపూట ఆ గ్రామానికి తాగునీటి ఎద్దడి

**- రెండు రోజులుగా తాగే నీరు కోసం బోరుబావులకు క్యూ కట్టిన జనం**

**- అయినా స్పందించని అధికారులు, కనీసం ట్యాంకర్లతోనైనా నీటిని అందించాలని కోరుతున్న ప్రజలు**



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల రెవెన్యూ గ్రామంలో దసరా పండుగ దినాన్న నీటి ఎద్దడి తలెత్తింది. పైపులైను పనుల వల్ల గ్రామానికి వస్తున్న నీటి సరఫరాను అధికారులు ఆపివేశారు. ఆపివేసిన అధికారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని మర్చిపోయారు. దీనితో గ్రామంలో నీటి కొరత ఏర్పడి పండగకు వచ్చిన బంధువులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. మోటార్ సైకిళ్ళ ఇతరత్రా వాహనాలు ఉన్నవాళ్లు దగ్గరలోని బావుల దగ్గర బారులు తీరి అదవి బాట పట్టారు. దీనిపై గ్రామ ప్రజలు తీయు రా సంతృప్తి వ్యక్తం చేస్తూ కనీసం నీరు వచ్చేంతవరకు మాకు అధికారులు స్పందించి ట్యాంకర్లతోనైనా మా గ్రామస్తులు నీటి ఎద్దుల నుండి రక్షించాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
4 అక్టోబరు 2025

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**మహబూబ్నగర్ సూర్య న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు గురువారం పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ లోని యం.జి. రోడ్ హైస్కూల్ ఆవరణ లో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ సిద్ధంతాలు,ఆశయాలను అందరూ ఆచరించాలని కోరారు. గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా చేసిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, కృష్ణ, వివిధ మండలాల బాధ్యులు అక్తర్ అహ్మద్, శ్రీకాంత్ యాదవ్, రాఘవేందర్, నాయకులు బి.ఆర్. రవి కుమార్, రాజశేఖర్ రావు, అబ్దుల్ రబ్, నదీమ్, ఖలీ%శీ% , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల చిన్నా రెడ్డి



**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండలం అప్పాయి పల్లె కీర్యా తాండలో బాధ్య నాయక్ గారి పిలుపు మేరకు పోచమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి కీర్యా తాండ రైతన్నలకు పసిడి సిరులు పండి, ప్రజలు సుఖ ,సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,నందిమల్ల రాము, భాస్కర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి




**గద్వాల సూర్య న్యూస్ :** గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతిని మరియు స్వతంత్ర సమర యోధుడు భారత దేశ రెండవ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి 121వ జయంతిలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు వారి చిత్ర పటాలకు పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీపిత మహాత్మాగాంధీ తన సిద్ధాంతాలైన సత్యం, అహింసతో దేనినైనా సాధించవచ్చు అని నమ్మిన వ్యక్తి అని, సత్యాన్ని, అహింస ను పాటించడంలో ప్రపంచ మానవాళికి అదర్శ%శీ%గా నిలిచారని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం లో అతివాదులను, మిత వాదులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, భారత స్వాతంత్ర్య పోరాటంలో విజయం సాధించారని , సమాజం లో జరిగే రుగ్మతలకు వెంటనే స్పందించేవారని, తను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే వారని అన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఉద్యమాలను అహింస మార్గం లో నడిపించారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి అని, మద్యపానం మాదకద్రవ్యాలు లేని భారతాన్ని చూడాలని కళగన్నారని , ఆడవాళ్ళు కూడా అర్ధరాత్రి ఒంటరిగా స్వేచ్ఛగా తిరిగెంత స్వాతంత్రం కావాలని ఆశించారు అని ఆయన ఆశయాలని సాధించే దిశలో మన మందరం శ్రేమించాలని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి గురించి మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదానిచ్చి దేశానికి సైనికుల, రైతుల గొప్పదనాన్ని తెలియజేసిన వ్యక్తి అని, భారత రెండవ ప్రధానిగా చక్కటి పారదర్శకమైన పాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్.ఎస్పై చంద్రకాంత్, ట్రాఫిక్ ఎ.ఆర్. ఎస్పై బాల చంద్రుడు, సాయుధ దళ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్బంగా ఘనంగా నివాళులు.

### - నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,బిజెపి నాయకులు

**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు గురువారం మహాత్మ గాంధీజీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మహాత్మా గాంధీజీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సత్యం మరియు అహింస ద్వారా ప్రపంచాన్ని మార్చవచ్చని నిరూపించారని ఆయన ఆదర్శాలు నేటికీ శాంతియుతమైన, న్యాయపరమైన సమాజాన్నినిర్మించడానికి స్ఫూర్తినిస్తున్నాయని, ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో జాతిపిత మహాత్మా గాంధీజీ అగ్రగన్యుడని సత్యమును అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని అన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశపు రెండవ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు,"జై జవాన్- జై కిసాన్" అనే నినాదాన్ని ఇచ్చారని దేశ సైనికులకు,రైతులకు నిరంతర స్ఫూర్తినిచ్చిందని, ఆయన నిజాయితీకి మారుపేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డబ్లేటి నరసింహ, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ,బిజెపి నాయకులు పాండు, ఢిల్లీ వాల కృష్ణ ,ఎస్ వై పవన్ కుమార్ ,సంఘాల పవన్, గంజిపేట తిమ్మన్న, శీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జీ జయంతి వేడుకలు

### - మహాత్మా గాంధీజీ ఆశయాలు కొనసాగించాలి : ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని చింతలపేట నందు జాతిపిత మహాత్మా గాంధీజీ 156వ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం శాంతి కి మార్గదర్శిఅని గాంధీ గారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు దేశం అంతటిని ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్రాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించి తన చివరి శ్వాస వరకు శాంతి అహింసా మార్గాలను ప్రచారం చేశారు బడుగు బలహీన అభ్యున్నతి కృషిచేసిన వ్యక్తి అని , గ్రామ పంచాయతీలు బాగు పడినప్పుడు గ్రామ పంచాయతీలు బాగుపడే రోజు దేశం బాగుపడుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలని, స్వచ్ఛభారత్ ఆకాంక్షించారు తెలిపారు. నేటి యువత గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, షుకుర్ సుధాకర్ , సుదర్శన్, తుమ్మల నరసింహులు రిజ్వాన్, రమేష్ రెడ్డి,మోబిన్, అన్వర్ , వీరేష్ , గాంధీ , ఫయాజ్, షాషా , నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ జిల్లా బాధ్యుల సేవలు అభినందనీయం

### - రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** పిఆర్‌టియుటిఎస్ జిల్లా బాధ్యులను ఆయూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులుగా జి.మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గాజి .సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా వి.బుచ్చారెడ్డిలు బాధ్యతలు స్వీకరించి దిగ్విజయంగా ఏడాది పాలనను పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ తో పాటు పలువురు జిల్లా, మండల నాయకులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి పిఆర్‌టియుటిఎస్ జిల్లా నాయకత్వం అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ఇటు మండల అటు రాష్ట్ర నాయకుల సమన్వయంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ తమదైన శైలి లో సేవలందించడం ప్రశంసనీయం అన్నారు. పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించడం, జిల్లా చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి మండల స్థాయిలో ప్రతిభ చాటినవారి ని గుర్తించి ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయడం, ఉత్తమ ఫలితాలు సాధించిన ఆయా పాఠశాలల హెచ్ యం లు, మండల విద్యాధికారులను సముచితమైన గుర్తింపు , గౌరవం ఇచ్చి సత్కరించడం వంటి అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్న ఘనత పి ఆర్ టి యు జిల్లా నాయకత్వానికి దక్కిందన్నారు. ముఖ్యంగా సి పీ ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని డిమాండు చేస్తూ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయడంలో జిల్లా నాయకత్వం ఎనలేని కృషి చేసిందని పేర్కొన్నారు. కాగా సన్మాన గ్రహీత లైనా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తామని అన్నారు. ఉపాధ్యాయుల ఉన్నతికి , యూనియన్ పటిష్టతకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, కృష్ణ సాగర్,మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షులు అత్తార్ అహ్మద్, దేవరకద్ర, కోయిల కొండ మండలాల ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్ యాదవ్, తిరుమల రాఘవేందర్, బి.ఆర్.రవి కుమార్, రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి పవళింపు డోలిక వితరణ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి కొత్తకోటకు చెందిన భక్తురాలు సరోజినీ దేవి టేకుతో తయారు చేయించిన స్వామివారికి నిత్య తొట్ల పూజ పవళింపు సేవ డోలికను అందజేశారు. విజయదశమి పర్వదినం రోజున స్వామివారికి పూజలు నిర్వహించి పవళింపు డోలికను అందజేశారు. అనంతరం అర్చకులు వాల్మీకి పూజారి దాతను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు రమేష్ వాల్మీకి పూజారులు ఉన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ కావడం మిత్ర మండలి కే గర్వకారణం
## స్నేహ మిత్ర మండలి అభినందన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి కంట్రోలర్ స్నేహ మిత్ర మండ లి సభ్యుడైన శ్రీనివాస్, వసుం ధర దంపతుల కూతురు వీణ గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్ గా పోస్టింగ్ దక్కడం మా స్నే హ మిత్ర మండలికి గర్వకా రణమని మిత్ర మండలి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో డిప్యూటీ కలెక్టర్ వీణ ను మిత్ర సభ్యులు అభి నందిం చి శాలువాతో ఘనం గాసన్మా నించారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్ర మండలి సభ్యులు డి.మల్లేష్,మిర్చి వెంకటయ్య,గోపాల కృష్ణ, శీల చంద్రశేఖర్ రెడ్డి,వకీల్ ప్రశాంత్,జగదీష్, జోల విజయ్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఊరంచతతాండలో చోటు చేసుకుంది ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఊరంచుతాండకు చెందిన దీపక్(36)అనే వ్యక్తికి రంగారెడ్డి జిల్లా,ఫరూఖ్ నగర్ మండలం,చించోడు గ్రామానికి చెందిన సుజాతతో గత 18సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు,కాగా గత రెండు సంవత్సరాల నుండి సంసార విషయమై దీపక్,సుజాతలు వేరువేరుగా ఉంటున్నారు. ఈ విషయంలో మనస్థాపానికి గురైన,దీపక్ శుక్రవారం ఉదయం దాదాపు 11గంటల సమయంలో తన ఉంటున్న ఇంటి పైకప్పుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినాడు,చుట్టుపక్కల వారు గుర్తించి,దీపక్ మెడ నుండి తాడును తొలగించి చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు దీపక్ మేనమామ రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**కోయిల్‌కొండ, సూర్య న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం వింజమూరు గ్రామంలో శు క్రవారం దసర పండుగ వేళ విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పట్వారి కొత్తూరు సత్యనారాయణ రెడ్డి (55) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందారు. ఇంట్లోనే ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. గ్రామంలో పండగపూట ఈ సంఘటన చోటు చేసుకోవడంతో విషాద ఛాయలు నెలకొన్నాయి. టిఆర్‌యస్ పార్టీలో సభ్యుడుగా కొనసాగుతున్న సత్యనారాయణ రెడ్డి హఠణ్మారనం చెందడం పట్ల గ్రామస్తులు ధిగ్భ్రాంతికి గురి అయ్యారు. మృతినికి భార్య, ఇద్దరు, కుమారులు, కుమార్తెలు ఉన్నారు.

## అమ్మవారి లడ్డు వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



**కోస్గి సూర్య న్యూస్:** విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకొని లడ్డూల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం పట్టణంలోని రామ్ లీలా మైదానంలో దసరా ఉత్సవాలలో 2002-2003 బ్యాచ్ మానస ఉన్నత పాఠశాలకు చెందినపదోతరగతి విద్యార్థులు దుర్గామాత పూజ అనంతరం లడ్డూలను పంచిపెట్టారు. గత సంవత్సరం నుంచి అమ్మవారు ప్రత్యేక లడ్డును తయారుచేసి పట్టణ వాసులకు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా యువకులు చేసిన కార్యక్రమం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మన్నె నరేష్ యాదవ్, నాగులపల్లి నర్సింలు, బండ అరుణ్, రవి, జ్ఞానేశ్వర్, మొగులప్ప, మాసుల రవి, అరుణ్, రమేష్ ,హరీష్, మల్లికార్జున్,గోపాల్

## ఘనంగా దసరా వేడుకలు



**లింగాల, సూర్యన్యూస్:** విజయానికి ప్రతికైనా విజయదశమి పురస్కరించుకుని మండలంలో ప్రజలు దసరా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతుల గురువారం ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఉదయం నుండే శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయ ప్రకారం సాయంత్రం ప్రధాన రహదారుల మీదుగా పెద్ద ఎత్తున సాగిన ఊరేగింపు కోదండ రామస్వామి ఆలయానికి చేరుకుంది. మేళ తాళాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య షమీ పూజలు నిర్వహించగా భక్తులు తిలకించారు. శమీ వృక్షం విజయానికి సంకేతమని, జమ్మి పాపాలను పోగుడుతుందని, శ్రీరాముడికి ప్రియమైనదని పండుగ విశిష్టతను పూజారి రామాచార్యులు వివరించారు. ప్రజలు జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## గాంధీజీ చూపిన మార్గంలో పయనిద్దాం
## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు చిన్నచింతకుంట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం బస్టాండు కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం ధర్మం సహనం అహింస మార్గాలు ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్రము సాధించామని ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్ దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహిమూద్ జి జి పౌలు మండల కాంగ్రెస్ నాయకులు వజీర్ బాబు జి ప్రతాప్ గూడూరు శేఖర్ బాలవర్ధన్ దామోదర్ జి పిలోగు జయరాజ్ గుండన్న చాకలి అశోక్ మన్సూర్ మోష విశ్వనాథ్ గౌడ్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న- ఆత్మీయ సమ్మేళనానికి గురువు గార్లకు ఆహ్వానం
## - మల్దకల్ జడ్పీహెచ్ఎస్ 2001- 2002 బ్యాచ్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఈనెల 5న జరగ బోయే స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ మల్దకల్ స్కూల్లో 2001 -2002 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు, పూర్వం చదువు నేర్పిన గురువు గార్లకు ఆహ్వాన పత్రికలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ మిత్రులకు%ఠ% మిత్రురాళ్లకు అందరికీ పేరు పేరునా ప్రతి ఒకరికి 5న..జర గబోయే సమ్మే ళనానికి తప్పకుండా రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్, వెంకట రాములు, నరసింహులు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరం కొనసాగిద్దాం:
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంకల గోకారన్న...



**మల్దకల్ సూర్య న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరం కొనసాగిద్దామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంకల గోకారన్న అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంకల గోకరన్న, శ్రీనివాస్ గౌడ్, చాపల కంట్ల కర్రెన్న చేతుల మీదుగా గాంధీ విగ్రహానికి పూలమాలలతో వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవా అహింస మార్గాన్ని ఎంచుకున్న మహాత్మా గాంధీ ఎందరికో ఆదర్శ పురుషుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం గోపాలకృష్ణ, ఉప్పరి శీను, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వత్తు గుండ్ల లో ఘనంగ దుర్గామాత నిమ్మజ్జనం



**దామర గిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో మరియు తాండ లో గత 11 రోజులుగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్దలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారిని పురవీధుల గుండ ఊరేగింపుతో నృత్యాలతో ,ఆటపాటలతో అమ్మవారిని ఊరేగించారు. అనంతరం అమ్మవారిని నిమ్మజ్జనానికి తరలించారు.

## ఘనంగా చౌడేశ్వారి మత ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మండలంలో ని సింగారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించారు. అనంతరం గురువారం అమ్మవారికి పంచామృతాభిషేకం మంగళహారతి నిర్వహించారు శుక్రవారం ఉదయం 10 గంటలకు అమ్మవారి పూజ అనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి సిద్దరామప్ప.బొంబాయి నరసింహులు ఉషప్ప అశోక్ కుమార్ చంద్రకాంత్ నర్సింలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




**కృష్ణ సూర్య న్యూస్ :** సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు. మండలంలోని జాతీయ రహదారి 167 సరిహద్దు చెక్ పోస్ట్ ను నారాయణ పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంతరం చెక్ పోస్ట్ బోర్డర్ పరిసరాలను పరిశీలించి అధికారులు విధులు పకడ్బందీగా నిర్వర్తించాలన్నారు. నిషేధిత పదార్థాలు, అక్రమ రవాణా, దొంగతనాలు,అక్రమ నగదు, మద్యం రవాణా, మానవ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను, ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి అరికట్టాలని అధికారులకు సూచనలు, సలహాలు సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, స్టేషన్ మ్యాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి వివరాలు అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరు క్రమశిక్షణ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలన్నారు. మండల పరిధిలో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని , అధికారులు బాధ్యతయుతంగా ,ప్రజలు మన్ననలు పొందేల విధులు నిర్వహించాలన్నారు. సరిహద్దుల వద్ద అనుమానాస్పద వాహనాలు వ్యక్తులపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలు, దొంగతనాలు జరగకుండా వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆనంతరం కేసుల రికార్డులు జనరల్ డైరీ లను తనిఖీ చేసి, 100 కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన కలిగి ఉండి బాధితులకు సహాయం అందించాలని పోలీస్ సిబ్బంది కి ఎస్పీ సూచనలు సలహాలు సూచించారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై ఎస్ఎం.నవీద్ , ఏఎస్ఐ సురేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మహాత్ముడి అడుగుజాడలో నడుస్తూ ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మహేష్ యువజన సంఘం అధ్యక్షులు. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పట్టణ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ స్వాతంత్రం సాధించడంలో మహాత్మా గాంధీ పాత్ర అపురమైనదని ఆయన అహింస సిద్ధాంత ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైందని ఆయన పేర్కొన్నారు యువజన సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సత్యం అహింస సహనం అనే విలువలను గాంధీ ప్రజలకు బోధించారని ఆ బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు అహింస ఆయుధంగా శాంతి సహనమే అతని మార్గంగా సత్యం ధర్మం ఆయన నినాదంగా దేశానికి స్వతంత్రం అందించిన మహనీయులు. మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన వేసిన పునాదులతోనే ఈరోజు దేశంలో శాంతి విభజన వర్గాల సమైక్య జీవన విధానం కొనసాగుతుంది. ప్రస్తుత సమాజంలో గాంధీ సిద్ధాంతాలు మరింత ప్రధాన్యం సంతరించుకున్నాయని దేశ అభివృద్ధి కోసం గాంధీ తత్వాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవై సభ్యులు రాజశేఖర్, విశ్వనాథం, శంకర్, విజయ్ కుమార్, శ్రీనివాసులు, హరికృష్ణబీ నాగరాజు, వినోద్ కుమార్, కార్తిక్, ప్రణయ్, శివచరణ్, నాగప్రసాద్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో ఘనంగా దసరా వేడుకలు



**చారకొండ సూర్య :** మండలంలో గురువారం దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో జమ్మి చెట్టు వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలా నాయకులు యువతి యువకులు మహిళలు బ్యాండు మేళాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరోగింపుగా జమ్మి వెళ్లి పూజలు చేశారు. ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సాయంత్రం వేళలో పాలపిట్ట దర్శనం చేసుకున్నారు.

## వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బోయ నాగరాజు ఆధ్వర్యంలో కాషాయం దళంలోకి భారీగా చేరికలు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తనగల గ్రామం నందు మండల అధ్యక్షుడు బోయ నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ లోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తనగల ముఖ్య నాయకులు మాజీ ఎంపిటీసీ నరేష్ రవిగౌడ్ ,రాజుగౌడ్, శంకరన్నగౌడ్, సిద్దయ్యగౌడ్ ,నరేంద్ర తో పాటు 100 మందికి పైగా బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక సంస్థల కన్వినర్ రామచంద్రారెడ్డి కొత్తగా చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ "దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరుతున్నాయి. జిల్లాలో బీజేపీ పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ నాయకత్వం లో రోజురోజు కు పార్టీ శరవేగంగా దూసుకెలుతుంది. బీజేపీ తీసుకొస్తున్న పథకాలు కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి ప్రయోజనం కలిగిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల ఆర్థిక శక్తివంతం, యువతకు ఉపాధి కల్పన, అన్ని రంగాల్లో బీజేపీ ముందంజలో ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో బీజేపీ వైపు ఆకర్షితులవడం సహజం. భవిష్యత్తులో తనగల గ్రామం అభివృద్ధి చెందడానికి బీజేపీ తప్ప మరే పార్టీకి శక్తి లేదన్నారు. ఈ చేరికలతో తనగల గ్రామంలో బీజేపీ మరింత బలపడిందని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పార్టీ అంకితభావంతో పనిచేస్తుందని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, సంజీవ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, ఐజ పట్టణ అధ్యక్షుడు భగత్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ హరికృష్ణ రంజిత్ పటేల్ మాజీ మండల అధ్యక్షుడు నరసింహులు పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ భీమన్న తదితరులు పాలుగోన్నారు.

## ఊట్కూర్‌లో ఐశ్వర్య డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు%-%యువజన, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఐశ్వర్య డయాగ్నోస్టిక్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మ్యాట్కార్ మోహన్ రెడ్డి కుమారుడు డాక్టర్ మ్యాట్కార్ భరత్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా క్లినిక్ నిర్వహిస్తూ, ఉచిత వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ క్లినిక్ ఆధ్వర్యంలోనే నూతనంగా ఆధునిక సదుపాయాలతో కూడిన డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించబడింది. ఇందులో రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, థైరాయిడ్‌తో సహా అన్ని రకాల పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో బికెఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఎం. బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్, మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, ఎం. గోపాల్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సలీం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, ఊట్కూర్ పట్టణ అధ్యక్షుడు కొక్కు లింగం, యువజన అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి, టప్ప యజ్ఞదత్తు, మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, బస్వరాజ్ గౌడ్, కురువ వెంకటేష్, సజ్జన్ కిరణ్ కుమార్, వెంకటరామ్ రెడ్డి, భరత్ అడ్వకేట్, పిఎంపి వైద్యులు సుభాష్, వినాయకరావు, టి. వెంకట్రావు, ఆర్. వెంకట్రావు, రఘు గౌడ్ (ఎల్బీనగర్), స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజ్వార్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్దోత్సవం ఘనంగా



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధి బిజ్వార్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్దోత్సవ కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య వక్త నర్సింగప్ప మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ 1925లో డా. కేశవ్ బాలిరామ్ హెడ్గెవర్ స్థాపించినప్పటి నుంచి నేడు అది మహావృక్షంలా దేశవ్యాప్తంగా విస్తరించి, నిస్వార్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం లక్షలాది స్వయంసేవకులు కృషి చేస్తున్నారని, అన్ని కులాలు%-%వర్గాలను ఐక్యమత్యం చేసి హిందూ సంఘటన కోసం సంఘం పనిచేస్తోందని చెప్పారు. బడుగు%-%బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని, అలాగే యుద్ధాలు, సునామీలు, వరదలు, తుఫానులు, మహమ్మారులు, విపత్తుల సమయంలో ప్రాణాలు లెక్కచేయకుండా సేవ చేసే వారు సంఘ్ స్వయంసేవకులేనని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక స్వయంసేవకుడు ఆర్ఎస్ఎస్‌లో చేరితే విశ్వకళ్యాణం భారత్ ద్వారానే సాధ్యమవుతుంది అని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతో పాటు చెట్లు నాటడం, కాలుష్య నియంత్రణలో సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా బిజ్వార్ గ్రామస్థుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శమీ పూజ నిర్వహించారు. పూజారి నరసింహ చారి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. దేవాలయ అధ్యక్షుడు దొరోల్ల కృష్ణయ్య ఆయుధపూజ అనంతరం ఆయుధంతో జమ్మి కొట్టి దసరా శుభారంభం చేశారు. అనంతరం అందరూ జమ్మి ఆకులు తీసుకుని ఆంజనేయ స్వామికి సమర్పించి, ఒకరికి ఒకరు పెట్టుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, హెచ్. నర్సింహా, శివకుమార్, సుధాకర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాజప్ప, సూర్యకాంత్, మహేష్ గౌడ్, రాజమూరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్



**గద్వాల సూర్య న్యూస్ :** గురువారం గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్ నందు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు గారు,బిఎస్ కేశవ్ పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి,అహింస మార్గంలో నడుచుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ ఎన్నుకున్న అహింస మార్గంలోనే, 200 ఏళ్ల బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చామని గుర్తు చేశారు. ఆనాడు మహాత్ముడు చూపిన దారిలో ప్రతి ఒక్కరూ నడుచు కుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. మహాత్ముల త్యాగాల ఫలితంగానే నేడు మనం దేశంలో స్వతంత్రంగా బతుకుతున్నాం అన్నారు. మహాత్ముల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, క్రాంతి, రాజారెడ్డి,దారసాలి,మోనేష్,గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు, రంజిత్, డి.శేఖర్ నాయుడు, లక్ష్మీరెడ్డి, రాయపురం వీరేష్,అబ్రహం, ప్రతాప్, సామెలు, హరి, చిన్న యాదవ్, అంజి, లోకేష్, చాకలి శ్రీనివాసులు, సయ్యద్, వీరేష్, నరసింహులు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద్దస్థితిలో వ్యక్తి మృతి



**రేవల్లి సూర్య :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామ చెరువులో గురువారం నాగర్ కర్నూలు జిల్లా గుడిపల్లి గ్రామానికి చెందిన మధురాజు పర్వతాలు (41)అనే వ్యక్తి అనుమానస్పద్దస్థితిలో మృతదేహం లభించింది పోలీసులు, బంధువులు తెలిపిన సమాచారం మేరకు మధురాజు పర్వతాలు కవిత ఇద్దరు భార్యభర్తలు, వీళ్ళు నాగర్ కర్నూల్ జిల్లా(మండలం) గుడిపల్లి గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కూతురు సోమవారం రాత్రి ఇంట్లోనే పడుకున్న పర్వతాలు, మరుసటి రోజు మంగళవారం ఉదయం నుంచి కనిపించడం లేదు, గ్రామం చుట్టుపక్కల, బంధువుల ఇళ్ళలో వెతికిన కనపడక పోవడం, ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ లో ఉండటం తో భార్య కవిత, కుటుంబ సభ్యులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం దాదాపు పది గంటల సమయంలో నాగపూర్ ఊర చెరువులో అటుగా వెళుతున్న బాటసారులకు ఒక మృత దేహం కనిపించింది, సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పైకి తీశారు. అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు, భార్య కవిత ఆ మృతదేహం పర్వతాలు గా గుర్తించారు.పర్వతాలు మృతి పై అనుమానాలు ఉండటంతో పోస్టార్టం కొరకై మృతదేహాన్ని నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పర్వతాలు భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రజిత తెలిపారు.

## చిన్నకొత్తపల్లిలో తొలిసారి శరన్నవరాత్రి ఉత్సవాలు.
## అమ్మవారి సేవలో గ్రామం మొత్తం ఉత్సవ శోభ

**రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఫిట్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి తోకల విష్ణువర్ధన్ యాదవ్.**



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ : మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామం తొలిసారిగా ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఛత్రపతి శివాజీ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ్యులు, ఫిట్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ యాదవ్ పర్యవేక్షణలో 11 రోజుల పాటు ఘనంగా దుర్గాభవాని పూజలు నిర్వహించారు. విజయదశమి రోజున ప్రత్యేక పూజలు, హోమాలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగి గ్రామమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ యాదవ్ మాట్లాడుతూ దేవతా ఆరాధన సమాజానికి ఆధ్యాత్మిక బలం, ఐక్యతను అందిస్తుంది. గ్రామంలో తొలిసారిగా నిర్వహించిన ఈ దుర్గాభవాని ఉత్సవాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు నిలుస్తాయి అని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొనడంతో చిన్నకొత్తపల్లి గ్రామం పూర్ణ ఉత్సాహంతో దసరా వేడుకలను జ్ఞాపకార్థకంగా మార్చుకుంది.

## బిజ్వార్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు
## - చెడుపై మంచి విజయం సాధించిన రోజు%-%దస్ హరా పండుగగా గుర్తింపు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు మహేష్ గౌడ్ నాయకత్వంలో శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ– విజయదశమి అనేది చెడుపై మంచి విజయం సాధించిన రోజు. రాక్షసులను వధించి రాముడు సాధించిన విజయాన్ని గుర్తు చేసుకుని మనం దీన్ని 'దస్ హరా'గా కూడా పిలుస్తాము. తొమ్మిది రోజుల నవరాత్రి పూజల ద్వారా మనలోని దుర్గుణాలను తొలగించి, దైవ శక్తిని పొందడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ఎన్. తిరుపతి, సి. తిరుపతి, బాబేష్ తదితరులు పాల్గొన్నారు. పూజా సందర్భంగా ఒకరికొకరు జిమ్మీ పెట్టుకుని అలయ్, బలయ్ ఇచ్చుకున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి గా అంబా భవానీ ఊరేగింపు



**రాజోలి సూర్య న్యూస్:** శరన్నవరాత్రుల సందర్భంగాచివరి రోజైన విజయ దశమి రోజున రాజోలి మండల కేంద్రంలోని అంబా భవానీ దేవాలయంలో అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి గా పూజలు అందుకున్నారు 11రోజుల నుండి అమ్మవారి ఆలయంలో మలక వేసి 11వ రోజు అయిన గురువారం దసరా ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని మరియు అమ్మవారి తో పాటు మలకను భక్తుల దర్శన అనంతరం మహా మంగళహారతి నిర్వహించిన తరువాత గ్రామవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి నీ దర్శించు కున్నారు ఊరేగింపుగా అమ్మవారివెంట వచ్చి తుంగభద్ర నది లో మలక నిమజ్జనం నిర్వహించారు.

## ఎంబిబిఎస్ విద్యార్థినిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** ఆకలి వేస్తే అన్నం మేతుకులు కాదు అక్షరాలు తినాలని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన స్ఫూర్తితో ఎంబిబిఎస్ సిట్ సాధించిన చదువుల తల్లి ఇందు,ను శుక్రవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామకాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య శారద దంపతుల కూతురు పెద్దింటి ఇందు ఉన్నతమైన చదువులు చదివి ఎంబిబిఎస్ తన లక్ష్యంగా పెట్టుకొని పేదరికం నిర్మూలించాలంటే అక్షర జ్ఞానం వికసించాలని ఒక ఆలోచనతోని నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి మంచి ర్యాంక్ సాధించింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా %వాణా% ఎంబిబిఎస్ మెడికల్ కాలేజీ లోనే సీట్ రావడం ఆనందనియమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...గత ప్రభుత్వం విద్యను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి,పిట్ట నాగేంద్రం,బెర్కి లక్ష్మయ్య,దశరథం,సంధ్యపోగు రాజు,దేవర్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో గాంధీజీ కి ఘన నివాళులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సూర్య న్యూస్ :** మహనీయుడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటా నికి ఆర్డీఓ రామచంద్రనాయక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగాతీసుకోవాలన్నారు. అహింసా మార్గంలో బ్రిటీష్ వారితో పోరాడి భారతదే శానికి స్వాతంత్రం అందించిన మహాత్ముడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాసరిపల్లిలో: ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని దాసరి పల్లి గ్రామంలో దసరా పండుగ రోజున విషాదం చోటుచేసుకుంది. పూజారి హనుమంతు వ్యవసాయ పనులు ముగించుకొని తన నివాసం ఇంటిదగ్గర భార్యకు స్నానం చేయడానికి వెళు తున్నానని చెప్పాడు. బోయ పూజారి హనుమంతు (40) మద్యం తాగిన మత్తులో వారి గ్రామంలోని రాజా బావిలో మధ్యాహ్నం 12 గంటలకు ఈత కొడుతూ ఊపిరాడక ప్రమాదవశాత్తు చనిపోయాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య బోయ పూజారి శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నందికర్ కేసు నమోదు చేసి ఫిర్యాదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా శమీ పూజలు



**నవాబుపేట్ సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విజయదశమి(దసరా)పర్వదిన వేదుకలు ఘనంగా జరిగాయి. దసరా పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. శమీ వృక్షానికి (జమ్మీ చెట్టుకు) ప్రత్యేక పూజ నిర్వహించి, ఆ జమ్మిని ఒకరికొకరు ఆప్యాయంగా జమ్మీ పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగ బతుకమ్మ పండుగ సంబరాలు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గ్రట్టెడ్డి పల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా శరన్నవరాత్రి పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులందరూ కలిసి మెలిసి నృత్యాలు చేశారు. గ్రామ పుర వీధులగుండా ఊరేగింపుగా ఊరి చివర బావిలో నిమజ్జనం చేశారు.

## మృత్యు ఒడిగా మారిన రాజోలి నుండి శాంతీనగర్ రహదారి



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి నుండి శాంతినగర్ కు వెళ్ళాలంటే భయంతో వనికి పోతున్నారు రాజోలినుండి బయటకు వెళ్ళాలంటే ఈ దారిగుండా వెళ్ళాల్సిందే అయితే ఇప్పుడు ఈ రహదారి నరకప్రయాణంగా మారిపోయింది రాజోలి పొలిమేర నుండి రొడ్డులో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి వర్షం వచ్చినపుడు గుంతలో నీళ్లు నిండి వాహనాలు నడపడం చాల ఇబ్బందికి గురౌతున్నారు మరోవైపు గుంతలు మూడు అడుగులు పైగా పడ్డాయి మరోవైపు కొత్తగా నిర్మించిన సుంకేసుల రిజర్వాయర్ నుండి రాజోలి పొలిమేర వరకు నిర్మించిన రహదారి గుంతలు పడ్డాయి ఈ రహదారి (సుంకేసుల రిజర్వాయర్ నుండి కోయిల్ దిన్నెవరకు)గురించి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు పట్టించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం - జిల్లా ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జాతిపిత మహా త్మా గాంధీ జయంతి సంద ర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వినీత్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు ల ర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింస దినంగా జరుపుకుం టారని అన్నారు. సత్యం, అహింస సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని, నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. దేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు కలిసి మెలిసి ఉండాలని సంకల్పించిన గొప్ప మానవతావాది గాంధీజీ. అలాంటి గొప్ప నాయకుని ఆదర్శంగా తీసుకుని మనము ప్రజలకు సేవ చేయాలని, కష్టపడే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ,శ్వేత, పోలీసు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో అచ్చంపేట మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు పార్టీ కోసం కష్టపడే వారికే అవకాశాలు కల్పిస్తామని స్థానిక ఎన్నికలపై రాజకీయ జ్ఞానం లేని వారు తప్పుడు ప్రచారం చేయొద్దు, ఎన్నికల్లో ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవాలి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ కార్యకర్తలకు సూచించారు ప్రతి ఒక్కరూ ప్రతి ఓటరు ను కలిసి అభివృధి కార్యక్రమాలను వివరించాలన్నరు కార్యక్రమంలో దొడ్ల నర్సయ్య యాదవ్. రామనాథం, గోపాల్ రెడ్డి, మండల గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### - ముఖ్య అతిధిగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ సంపత్ కుమార్.



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ఆయా గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఎర్రవల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాపాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అమలుతో గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్యంగా గ్రామాల్లోని ప్రజలకు విస్తృతంగా అభివృద్ధి పథకాల విషయంపై ప్రచారం చేసి వివరించి అభ్యర్థులను గెలిపించడమే ముఖ్య ఉద్దేశంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని, ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం ఎఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సూచించారు. ఈ సమావేశంలో ఎర్రవల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట నూతన ఎస్పీగా వినీత్ బాధ్యత స్వీకరణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన డాక్టర్ జి.వినీత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందుపోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆ యన ఇదివరకు కొత్తగూడెం ఎస్పీగా, మాదాపూర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్‌పోలీస్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట జిల్లాఎస్పీగా రావడం జరిగింది.ఎస్పి 2017 (బ్యాచ్) సంవత్సరంలో ఐపిఎస్‌గా నియమితులయ్యారు. డిఎస్పి నల్లపు లింగయ్య జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీకి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ సఫారీ సేవలు పున: ప్రారంభం



**అచ్చంపేట సూర్యన్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల అందాలను తిరిగి బయట ప్రపంచ యాత్రికులకు, పకృతి ప్రేమికులు తిలకించే సందర్భం రానే వచ్చింది. జులై నుంచి సెప్టెంబర్ వరకు సఫారీ సేవలను అటవీ శాఖ అధికారులు పెద్ద పులుల సంరక్షణ ఇతర వన్యప్రాణుల సంతానోత్పత్తి రోజులుగా ప్రకటించిన నేపథ్యంలో 90 రోజుల పాటు సఫారీ సేవలు అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలో పూర్తిగా నిలిచిపోయాయి. తిరిగి ఆ సేవలను నేటి నుంచి పునరావృతం అనగా అక్టోబర్ ఒకటి నుంచి అవుతున్నాయని అటవీశాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసియా ఖండంలో రెండో అతిపెద్ద అటవీ ప్రాంతం. నల్లమల్ల అటవీ ప్రాంతం అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతాన్ని దేశంలోనే అతి పెద్ద పులుల సంరక్షణా కేంద్రాలలో ఒకటి. ఈ అరణ్యంలోని సమృద్ధమైన వన్యప్రాణులను సుందరమైన ప్రకృతి దృశ్యాలను పర్యాటకులు చూస్తూ పకృతి ప్రేమికులకు మరింత అనుభూతి అనుభవించేందుకు బుధవారం నుంచి సఫారీ సేవలను అందుబాటులోకి తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ అనుభూతిని పొందడానికి అందరికీ అవకాశం ఉంది. నల్లమల్ల ప్రాంతాన్ని సఫారీ ద్వారా పర్యటించే సందర్శకులు రిజర్వ్‌లోని కోర్, బఫర్ ప్రాంతాలలో నిర్వహించబడే గైడ్ సఫారీ రైడ్స్ ద్వారా పులులు, చిరుతలు, అడవి కుక్కలు, దుప్పులు, ఎలుగుబంట్లు, నెమళ్లు, విభిన్న జంతువులు, పక్షులు, వృక్షజాలాన్ని వీక్షించవచ్చు. ఈ సఫారీలు శిక్షణ పొందిన నేచర్ గైడ్లు, డ్రైవర్ల పర్యవేక్షణలో నిర్వహించబడతాయి. ఈ ప్రదేశాల్లోనే సఫారీ సౌకర్యం సఫారీ ద్వారా యాత్రికులు అమ్రాబాద్ మండలం మన్ననూర్, దోమల పెంట రేంజ్ పరిధిలో గల ఫరహాబాద్, గుండం, దోమలపెంట (అక్క మహాదేవి సఫారీ) ఇతర నిర్ణీత ప్రదేశాలలో సఫారీ సౌకర్యాలు లభ్యమవుతాయి. పర్యాటకులు ప్లాస్టిక్ వాడరాదు. అలాగే చెత్త వేయరాదు, వన్యప్రాణులకు ఆహారం పెట్టరాదు. సఫారీ సమయంలో నిశ్శబ్దంగా ఉండాలి. ఎకోటూరిజం నియమాలను పాటించాల్సి ఉంటుంది. సఫారీతో పాటు ఉమామహేశ్వరం, ప్రతాపరుద్ర, రేగడి ట్రెక్కింగ్ మార్గాలు కూడా సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా సహజ సౌందర్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించవచ్చునని. ప్రకృతి ఒడిలో పర్యాటకులను అటవీ శాఖ అధికారులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

## గాంధీజీ కలలుగన్న సమాజాన్ని నిర్మిద్దాం

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** భారత దేశంలో గాంధీజీ కలలుగన్న మెరుగైన పౌర సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ సత్యాన్ని పాటిస్తూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్ముడి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జడ్పీటిసి బరిలోకి సిపిఎం



**కోడేరు, సూర్య న్యూస్:** మండలంలోని ఆరు ఎంపీటీసీ అభ్యర్థులు, జెడ్పిటిసి అభ్యర్థి ఎన్నికల బరిలో నిలబడనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి పి. రవి తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సిపిఎం పార్టీ ఈసారి ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల బరిలో నిలిచి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించి మండల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి, పాలక ప్రభుత్వంపై ప్రజలు పోరాటాలు చేయడానికి ప్రజల మద్దతు కావాలని ఆయన కోరారు. ఎర్ర జెండా బిడ్డల గెలుపుకై ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని మండల ప్రజలను ఆయన కోరారు.

## ఊట్కూర్‌లో అమ్మవారి విగ్రహ ఊరేగింపు వైభవంగా

### - భక్తులు, చిన్నారుల నృత్యాలు, యువతీ-యువకుల డీజే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం అమ్మవారి విగ్రహాన్ని వైభవంగా ఊరేగించారు. ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి హారతులు నిర్వహించారు. చిన్నారులు శక్తి దేవత వేషధారణలో చేసిన నృత్యాలు, భక్తులు ప్రదర్శించిన చెక్కభజనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. డీజే సౌండ్‌పై జానపద గీతాలకు అనుగుణంగా యువతీ-యువకుల నృత్యాలు ఊరేగింపునకు మరింత శోభను చేకూర్చాయి. అదనంగా, అమ్మవారి చీరలను వేలం వేశారు, భక్తులు దానిని కొనుగోలు చేసి దైవానికి ప్రత్యేక సత్కారం ఘనంగా చూపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, అడ్వకేట్ భరత్, అమ్మవారి దీక్షను తీసుకున్న యువతీ-యువకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757